

మహబూబ్ చాంద్ సేవలు ఆదర్శనీయం : డిఇఒ

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉపాధ్యాయులకు మహబూబ్ చాంద్ సేవలు ఆదర్శనీయమని డిఇఒ మీనాక్షి అన్నారు. ఆదివారం ఉమేష్‌చంద్ర కళ్యాణ మండపంలో ఉర్దూ బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన మహబూబ్ చాంద్‌ను సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు ఎ.పద్మనాభం అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని పేర్కొన్నారు. వృత్తిపట్ల గౌరవం, అంకిత భావంతో పని చేయడం ఆదర్శనీయమని చెప్పారు. విరమణ కేవలం ఉద్యోగానికి మాత్రమేనని, వృత్తికాదని తెలిపారు. కార్యక్రమంలో చెన్నూరు ఎంఇఒ సునీత, కర్నూల్ డైట్ కళాశాల ఇన్‌ఛార్జీ ప్రిన్సిపల్ ఆయుబ్ హుస్సేన్, ఎన్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్.ఎండి.ఇలియాస్‌బాష, రూట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, ఐటా రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రజాక్,ఎంఇఒలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెచ్ఐవి బాధితులను చులకనగా చూడొద్దు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు

ప్రజాశక్తి - కడప అర్బన్

హెచ్ఐవి బాధితులను వివక్ష లేకుండా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.నాగరాజు పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అన్నారు. హెచ్ఐవికి చికిత్స ఉందని, ఎఆర్‌టి మందులు వాడాలని పేర్కొన్నారు. వ్యాధి బారిన పడినా సమాజంలో వారికి గౌరవంగా బతికడానికి అన్ని హక్కులు కలిగి ఉంటాయని తెలిపారు. హెచ్ఐవి - 2017 యాక్ట్ వీరికి అండగా ఉంటుందని చెప్పారు. డిఎల్ఎటిఒ డాక్టర్ ఎస్.రవిబాబు మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఐవి సేవలు వినియోగించుకోవాలని కోరారు. డిఐఒ డాక్టర్ ఉమామహేశ్వర కుమార్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగి ఉండాలని పేర్కొన్నారు. హెచ్ఐవిపై అవగాహన కలిగి ఉండాలని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వారికి మెమొంటో, సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా డెమో భారతి, దిశా సూపర్‌వైజర్ పి.వి.ప్రసాద్, టీం సాదిక్, సిలార్, అఫ్రోజ్, నర్సింగ్ కాలేజి, ఎన్‌వైకె, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి, ఆర్ఆర్‌సి, ఎఎన్ఎంలు, డిఎల్ఎస్ఎ, ఎపిఎస్ఎసిఎస్ ఫెసిలిటీస్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ నాగరాజు

రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పేదలకు కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తుందని అర్హులైన ప్రతి ఒకరూ దరఖాస్తు చేసుకోవాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అధికారంలోకి వస్తే అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తామని ఆరోజు తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 5 నెలలకే అర్హులైన పేదలికు కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడే కాని ఒక కొత్త రేషన్ కార్డు s, ఒక కొత్త పింఛన్ మంజూరు చేసిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకుని కార్డులు రాని వారికి కూడా కూటమి ప్రభుత్వం లో మంజూరు చేస్తామని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు పింఛన్లకు సోమవారం నుంచి దరఖాస్తులు స్వీకరణ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. సంక్రాంతి కానుకగా అర్హులకు జనవరిలో కొత్త కార్డులు మంజూరు చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో వచ్చే కొత్త కార్డులపై పాలకుల పేరు లేకుండా రాజముద్రతో జారీ చేస్తుందని తెలిపారు.



రాచాయపేటలో వరినాట్లు వేస్తున్న కూలీలు

జోరుగా వరి నాట్లు

ప్రజాశక్తి - గోపవరం : మండలంలోని రాచాయపేటలో రబీలో వరినాట్లు జోరుగా వేస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు అనుకూలముగా ఉండడంతో రైతులు నాట్లకు సమాయత్తమయ్యారు. నాట్లు వేసే ముందు నారు కొనలు తుంచాలని, అలా చేయడం వల్ల కాండం తొలుచు పురుగు నివారణ అవుతుందని వ్యవసాయ సంచారకులు నాగరాజు అన్నారు. ఆదివారం ఆయన వరినాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాండం తొలిచే పురుగు తల్లి పురుగు వరి నారులో కొనలపై 400-500 గుడ్లు పెడుతాయని చెప్పారు. అవి గొంగళిపురుగు గా మారి పంటకు విపరీతంగా నష్టము కల్గిస్తుందని చెప్పారు. దోమ పోటు నివారణ కోసం కాలి బాటలు తీయాలని సూచించారు. ప్రతి రెండు మీటర్లకు ఒక అడుగు విస్తీర్ణం వదిలి నాటితే గాలి వెలుతురు బాగా సోకి దోమ పోటు రాదని చెప్పారు. సులువుగా ఎరువులు,(క్రిమిసంహారక మందులు వాడుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు.



సావిశెట్టిపల్లెలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-కాశినాయన

మండల పరిధిలోని సావిశెట్టిపల్లెలో నరసాపురం ఆరోగ్య కేంద్ర వైద్యులు బి.ఎస్.ఎన్ ప్రశాంతి పి.పుష్ప ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని వైద్యాధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు రోజుల నుంచి గ్రామంలో నలుగురికి వైరల్ ఫీవర్ రావడంతో వైద్య సిబ్బంది అప్రమత్తమై ముందస్తుగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి చికిత్సలు అందిస్తున్నామని చెప్పారు. లార్వా సర్వే చేయించి జ్వరాలు ఉన్నవారికి ఆర్‌డిటి, మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహించి వారికి తగు మందులు అందజేస్తున్నామని చెప్పారు. దాదాపు 20 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో సిహెచ్ నిర్మల, పిహెచ్ఎన్ శారద, హెచ్ఎస్‌డి బాలయ్య, ఎఎన్ఎంలు బీబీ సువార్త, హెచ్ఎ చంద్రశేఖర్ ఎంఎల్‌హెచ్‌పి ప్రతిభ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదిగల కృతజ్ఞత సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కడప అర్బన్

విజయవాడలో ఈ నెల 10న నిర్వహించే కృతజ్ఞత సభను జయప్రదం చేయాలని ఎపి మాదిగల రిజర్వేషన్ సమితి నాయకులు శివ పిలుపు నిచ్చారు. ఆదివారం ఎన్‌జిఒ హోం ఆవరణలో చలో విజయవాడ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణ కార్యాచరణ అమలుకు సిద్ధపడుతున్న తరుణంలో 29 ఎస్‌సి రిజర్వ్‌డ్ అసెంబ్లీ సీట్లను మాదిగలకు కేటాయించి సమ న్యాయం పాటించిన సిఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు ఈనెల 10న విజయవాడలో మాదిగల కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నారని చెప్పారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికారప్రతినిధి హరిబాబు, వెంకటరమణ,రామయ్య, ఉపాధ్యక్షులు రాములయ్య, మస్తానయ్య, సుబ్బరాయుడు, రమేష్, గురవయ్య, రామయ్య పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

గండికోటలో టోల్ వసూళ్లు దారుణం

ప్రజాశక్తి - కడప అర్బన్

గండికోటకు నిధులు కేటాయిస్తున్నా జిల్లా పర్యాటక శాఖ అధికారులు అభివృద్ధి పేరుతో పర్యాటక ప్రాంతమైన గండికోటకు వచ్చే పర్యాటకులతో టోల్ ఫీజు వసూలు చేయడం దారుణమని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. ఆదివారం కడప ఆర్‌టిసి బస్టాండ్ వద్దనున్న జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర పురావస్తు శాఖ ఆధీనంలో ఉన్న గండికోటకు ఎక్కడా లేని వింతలో భాగంగా గ్రామ అభివృద్ధి కోసం జిల్లా పర్యాటక శాఖ అధికారులు పర్యాటకుల నుంచి టోల్ ఫీజులు వసూలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకవైపు ప్రభుత్వం గండికోట అభివృద్ధికి దాదాపు రూ.70 కోట్ల దాకా నిధులు కేటాయించారని, జిల్లా పర్యాటక శాఖ అధికారులు మళ్ళీ అభివృద్ధికి నిధులు కావాలి అని పర్యాటకుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. టోల్ వసూళ్లు చేస్తూ నామినల్ మన్యువల్ టికెట్లు ఇస్తున్నారన్నారు. గ్రామంలోకి రావాలంటే ఫీజు, పార్కింగ్ చేయాలంటే మరొక ఫీజు వసూలు చేస్తూ ప్రజలు, పర్యాటకుల జేబులు చిల్లు చేస్తున్నారున్నారు భవిష్యత్‌లో ఈ విషయమై పర్యాటక శాఖ మంత్రిని కలుస్తామని విషయాన్ని ఆయనకు వివరిస్తామని తెలిపారు.సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బ.నరసింహులు పాల్గొన్నారు.

అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - కడప అర్బన్

రోడ్లపై, ఆలయాలు, దగ్గర, బస్టాండ్‌ల్లో చలికి, దోమలకు అవస్థలు పడుతున్న అభాగ్యులకు వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నగరమంతా తిరిగి ఎవరికి అవసరమో గుర్తించి రాత్రి 11 గంటల నుంచి 4 గంటల వరకు దుప్పట్లు అందచేశామన్నారు. ఏ ఆదరణ లేకపోతే తమ సేవాశ్రమంలో ఉచితంగానే ఆశ్రయం కల్పిస్తామని అభాగ్యులకు భరోసానిచ్చారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు టి. వెంకట సురేష్, కేతన శ్రీనాథ్, యం.రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సంఘం నాయకులు

వనభోజన మహోత్సవం

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె

బలిజ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సగినాల శ్రీనివాసులు, రాయల్ కార్యదర్శి రెడ్డయ్య ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపేట గంగమ్మ ఆలయం వద్ద ఎపి టూరిజంలో ఆదివారం ఘనంగా కార్తీకవన భోజనాలు నిర్వహించారు. బలిజ సంఘం సీనియర్ నాయకులు పివిఎస్ మూర్తి పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సంఘం బలపడి సంక్షేమం అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చార. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు అమరప్ప , గంధం మోహన్ బాబు, టింబర్ డిపో శ్రీనివాసులు ,అధికారికృష్ణ, హరి ప్రసాద్ ,హరేంద్రనాథ్, సుంకర శ్రీనివాసులు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

19న బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - కడప అర్బన్

రెడ్డి సేవా సమితి కడప స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన వేమన పద్య పఠన పోటీలలో ప్రతిభ చూపిన వారికి ఈ నెల 19న వేమన జయంతి సందర్భంగా బహుమతుల ప్రదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి తెలిపారు. ఆదివారం తుదిదశ పోటీలు కడప రెడ్డి సేవా సమితిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, మరో ఐదుగురిని ప్రోత్సహక బహుమతులకు ఎంపిక చేశామని పేర్కొన్నారు. వేమన జయంతిలో విశిష్ట అతిథులచేత నగదు బహుమతులు అందిస్తామని చెప్పారు. ప్రథమ బహుమతి నాగార్జున మోడల్ స్కూల్ విద్యార్థి బి.వి.జాహ్నవి, ద్వితీయ బహుమతి ఎం.వైష్ణవి, తృతీయబహుమతి ప్రొద్దుటూరు జెడ్‌పిహెచ్ఎస్ దొరసానిపల్లె విద్యార్థి పి.సి.లాలిత్యారెడ్డి, మరో ఏడుగురికి ప్రోత్సహక బహుమతులు అందిస్తున్నామని తెలిపారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా డాక్టర్ చింతకుంట శివారెడ్డి, డాక్టర్ పొదిలి నాగరాజు, డాక్టర్ జి.వి.సాయిప్రసాద్ వ్యవహరించారన్నారు. కార్యక్రమంలో సమితి కోశాధికారి ఆదినారాయణరెడ్డి, కార్యవర్గ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, వెంకటరెడ్డి, నాగేశ్వరరెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సెమీక్రిస్మస్ సంబరాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని శిల్పారామం కళావేదికపై ఆదివారం డ్రీమ్ మీడియా సుజాత సహకారంతో సెమీక్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వేదికపై క్రిస్మస్ తాత చిన్నారులను అలరించారు. చాక్లెట్ల అందించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వీటిని శిల్పారామం పరిపాలనాధికారి పి.శివ ప్రసాద్ పర్యవేక్షించారు.



సెమీక్రిస్మస్ వేడుకల్లో చిన్నారులు

నగర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ఉద్యమాలు

నగర మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

ప్రజాశక్తి - కడప అర్బన్

నగర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం సిపిఎం నగర 6వ మహాసభ చిన్న చౌక్ రామకృష్ణ నగర్‌లో నిర్వహించారు. మహా సభకు ముఖ్య అతిధులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అదానితో చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అదానికి ఇచ్చిన భూములను వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంపదను కాపాడాలని డిమాండ్ చేశారు. గౌతమ్ అదాని ఆర్థిక నేరాలను అమెరికా న్యాయశాఖ బయట పెట్టిందని చెప్పారు. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్రస్థాయి ఒప్పందాలను పొందేందుకు నాలుగు రాష్ట్రాల అధికారులకు అప్పటి అధికార పార్టీ నాయకులకు రూ.2,200 కోట్లు లంచాలుగా ఇచ్చి సోలార్ విద్యుత్ అనుమతులు పొందారని తెలిపారు. ఈ లంచంలో అధిక మొత్తం గత ప్రభుత్వ వైసిపి నాయకులకు, అధికారులకు రూ.1,750 కోట్లు లంచాలు సెకి అనుమతుల కోసం ఇచ్చారని అమెరికా ప్రభుత్వం వెల్లడించింద అన్నారు. ఇంత పెద్ద ఎత్తున అవినీతి జరిగినా సిఎం చంద్రబాబు అసెంబ్లీలో పరిశీలిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజల నెత్తిన కోట్ల రూపాయల సర్దు బాటు విద్యుత్ ఛార్జీలను జగన్ ప్రభుత్వం మోపిందని పేర్కొన్నారు. ఇకనైనా రాష్ట్ర కూటమి ప్రభుత్వం అదానీ మోసాలను పసిగట్టి ఆంధ్రప్రదేశ్లో ఆదాని సంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వామపక్షాలకు-ఎన్నికల శక్తికి మధ్య భారీ అంతరం ఏర్పడిందని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే వామపక్షాలు గెలవాలని పేర్కొన్నారు. ప్రజల నిత్యజీవిత సమస్యపై పోరాడేది సిపిఎం ఒక్కటే అన్నారు. కమ్యూనిస్టుల అభిప్రాయాలను ప్రజల ఆహ్వానిస్తున్నారని, వర్గ దృక్పథంతో ప్రజల ఆలోచనలు రాజకీయ శక్తిగా మార్చాల్సిన బాధ్యత సిపిఎం సభ్యులపై ఉందన్నారు. నగరం సమగ్రాభివృద్ధికి సిపిఎం కార్యకర్తలు ప్రజల వద్ద వెళ్లి సమీకరించి, ప్రజా పోరాటాలలో భాగస్వాములు చేసి, ప్రభుత్వాలపైన వత్తిడి తీసుకురావాలన్నారు. మహాసభల్లో సిపిఎం నగర కార్యదర్శి ఎ.రామ్మోహన్ మూడు సంవత్సరాల కార్యక్రమాల రిపోర్టు ప్రవేశపెట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐ.ఎన్. సుబ్బమ్మ, శివకుమార్ మాట్లాడారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. నగర మహాసభకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె శ్రీనివాసులు రెడ్డి నగర కమిటీ సభ్యులు చంద్రారెడ్డి జమీల అధ్యక్షత వహించారు. సీనియర్ నాయకులు వెంకటాద్రి, సిపిఎం నగర నాయకులు వెంకటేశ్వర్లు, రామకృష్ణారెడ్డి, రవి, వెంకటసుబ్బయ్య, గోవిందు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

సమగ్ర అభివృద్ధిపై తీర్మానాలు

నగరంలోని పేదలు నివశించే ప్రాంతాలైన ఆర్.కె. నగర్, భగత్ సింగ్ నగర్, సుందరయ్య నగర్, తదితర ప్రాంతాలకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాని, బుగవంక ఆధునీకరణకు నిధులు కేటాయించాలని, నగరంలో అండర్ గ్రౌండ్ డ్రెనేజీ ఏర్పాటు చేయాలని, కడప కార్పొరేషన్‌లో పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచాలని, మంచినీటి సమస్యలను శాశ్వత ప్రాతిపదికగా పరిష్కరించాలని, ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి కాపాడాలని కోరారు. నిర్మాణాల ఆమోదించి భవిష్యత్తు కార్యక్రమాన్ని ఉద్యమాలను ప్రకటించారు.



జెండాను ఆవిష్కరిస్తున్న నగర కార్యదర్శి రామ్మోహన్

ఎన్‌టిఆర్ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

రూ. ఐదు లక్షలతో వృద్ధులకు ఆయుష్మాన్ సేవలు
జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ వి.బాలాంజనేయులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఎన్‌టిఆర్ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి. నెట్‌వర్క్ ఆస్పత్రుల దగ్గర నుంచి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్,104 కాల్‌సెంటర్, హెల్ప్‌డెస్క్, ఆరోగ్యమిత్రలను సంప్రదిస్తే పరిష్కారం లభిస్తుంది. రేషన్‌కార్డులు లేకపోవడం, కార్డుల్లో పేర్లు నమోదు చేయకపోవడం వంటి సమస్యలు ఎదుర్కొనే రోగులు సిఎంసి లెటర్ ద్వారా ఆరోగ్యశ్రీ సేవలకు అర్హత కల్పిస్తాం. కేంద్ర ంలో ఆయుష్మాన్‌భారత్ పథకంలో భాగంగా రూ.ఐదు లక్షల వరకు 70 ఏళ్లు నిండిన వృద్ధులకు ఉచిత వైద్యసేవలు అందిస్తుందని, ఆధార్‌కార్డుతో ఇకెవైసి అప్‌డేట్ చేసు కోవాలని పేర్కొంటున్న ఎన్‌టిఆర్ వైద్యసేవ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ వి. బాలాంజనేయులుతో ముఖాముఖి...



ముఖా ముఖి..

ఎన్‌టిఆర్ వైద్యసేవ నెట్‌వర్క్ హాస్పిటల్స్ ఎన్ని?

జిల్లావ్యాప్తంగా ఎన్‌టిఆర్ నెట్‌వర్క్ పరిధిలో 106 ఆస్పత్రులున్నాయి. ఇందులో ప్రయివేటు 41, పిహెచ్‌సి 53, సిహెచ్‌సి 07, ప్రభుత్వం 01, జిజిహెచ్‌లు 02, జిల్లా ఆస్పత్రి 01, ఏరియా ఆస్పత్రి 01 ఉన్నాయి.

ఎన్‌టిఆర్ వైద్యసేవ ఆపరేషన్ల సంఖ్య ఎంత?

2019 నుంచి 2024 డిసెంబర్ నాటికి 1,19,839 మందికి ఆరోగ్యశ్రీ పథకం కింద పలువురు రోగులకు సేవలు అందించడమైంది. రోజుకు 40 నుంచి 50 ఆపరేషన్ల లెక్కన నెలకు 1500 నుంచి 2000 ఆపరేషన్లు చేయిస్తున్నాం. ఈమేరకు రూ.66.60 కోట్లను చెల్లించడమైంది.

అత్యధిక సర్జరీ కేసులేమిటి?

రాష్ట్రప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద 3,255 వ్యాధులకు చికిత్సలు అందిస్తోంది. ఉమ్మడి కడప జిల్లావ్యాప్తంగా అత్యధికంగా ఆర్థోపెడిక్, గైనకాలజీ, కార్డియాలజీ, డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా చికిత్సలు చేయించుకుంటున్నారనేది ఓ అంచనా.

కార్డులు లేని, పేర్లు గల్లంతైన రోగుల పరిస్థితేమిటి?

రేషన్‌కార్డులు లేని, పేర్లు గల్లంతైన పేద రోగులకు ఆరోగ్యశ్రీ పథకం వర్తించే ప్రయత్నం చేస్తున్నాం. ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స తీసుకోవాలనుకుంటున్న రోగులకు సిఎంసి లెటర్‌ను అందించి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు సిఫారసు చేస్తాం.

ఆరోగ్యశ్రీ రోగులు ఫిర్యాదు చేయాలనుకుంటే ఎలా?

ఎన్‌టిఆర్ వైద్యసేవలు సక్రమంగా అందని పక్షంలో రోగులు హెల్ప్ డెస్క్, ఆరోగ్యమిత్ర, 104 కాల్‌సెంటర్లను ఆశ్రయించే సదు పాయం కల్పించాం.

నెట్‌వర్క్ ఆస్పత్రులపై చర్యలు తీసుకున్న ఉదంతాల గురించి చెప్పండి?

ఐదు నెట్‌వర్క్ ఆస్పత్రులు రోగుల నుంచి వసూళ్లకు పాల్పడిన నేపథ్యంలో జరిమానాలు విధించడమైంది. కడప, పులివెందుల పట్ట ణాలకు చెందిన ఆస్పత్రులు కావడం గమనార్హం.

ఆయుష్మాన్‌భారత్ హెల్త్‌కార్డుదారుల వివరాలు చెప్పండి?

జిల్లాలోని 37 మండలాల పరిధిలో 1,60,292 మంది వృద్ధులు ఉన్నట్లు గుర్తించాం. జిల్లాలోని అర్హులైన వృద్ధులు ఎఎన్ఎంలను సంప్రదించి ఆధార్‌కార్డుతో ఇకెవైసి చేయించుకోవాలి.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అంజాద్‌బాషా

హామీలను తుంగలో తొక్కిన ప్రభుత్వం

ప్రజాశక్తి - కడప

కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏమాత్రం నెరవేర్చకుండా తుంగలో తొక్కిందని మాజీ డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా పేర్కొన్నారు. కేవలం కక్ష సాధింపు చర్యలు మాత్రమే ఈ ప్రభుత్వంలో కనిపిస్తున్నాయన్నారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. మైనార్టీలకు ఎక్కడ అన్యాయం జరిగినా వైసిపి తరఫున పోరాడుతామని హెచ్చరించారు. ఆదివారం మధ్యాహ్నం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ అనేక హామీలు ఇచ్చారు, కానీ ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు అన్నారు. నిధులు లేవంటూ జగన్‌పై నిందలు వేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా 2023లో జీవో 47 కింద వక్ఫ్ బోర్డు నియామకం చేశాం తెలిపారు. ఆ జీవోను ఉపసం హరించుకోవడం దుర్మార్గం అన్నారు. కేవలం టిడిపి వారిని నియమించుకుని వక్ఫ్ ఆస్తులకు దురాక్రమణ చేయాలనే ఆ జీవో రద్దు చేశారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని తెచ్చిందని, దాన్ని ముస్లిం సామాజిక వర్గం వ్యతిరేకిస్తోందని తెలిపారు. జగన్ ఆదేశాలతో పార్లమెంటులో వైసిపి వ్యతిరేకించిందని అన్నారు. వక్ఫ్ ఆస్తులకు అన్యాక్రాంతం చేసేందుకే ఈ చట్టం తెస్తున్నారు అని తెలిపారు. దీని వల్ల ముస్లిముల హక్కులు దెబ్బతింటాయని, జీవో రద్దుపై తాము చట్టప్రకారం పోరాడుతామని చెప్పారు. సమావేశంలో కార్పొరేటర్ మహమ్మద్ షఫీ, మాజీ కార్పొరేటర్ మున్నా,నాయకులు బిహెచ్ ఇలియాస్, రాయల్ బాబు, మాస్టర్ అహ్మద్ , జఫ్రులా పాల్గొన్నారు.

'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' తాత్కాలికంగా రద్దు

ప్రజాశక్తి - కడప : సోమవారం నిర్వహించబోయే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (గ్రీవెన్సు) తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తుపాన్ కారణంగా జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశమున్నందున తాత్కాలికంగా రద్దు చేశామన్నారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని విజ్ఞప్తి చేశారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి - కడప అర్బన్

దూదేకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మన్నూరు అక్బర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడడం అభినందనీయమని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ అన్నారు. ఆదివారం దూదేకుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పాత కలెక్టరేట్ వద్ద 14వ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం, రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించి బ్లడ్ బ్యాంకులకు అందజేయడం హర్షణీయమన్నారు. రక్తం ప్రాణదానంతో సమానమని, రక్తం అందక ఎంతోమంది ప్రాణాల కోల్పోతున్నారని చెప్పారు. గర్భిణులకు, తల సేమియా వ్యాధిగ్రస్తులకు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి ఇలా ఎంతోమందికి రక్తం అవసరమని పేర్కొన్నారు. మన్నూరు అక్బర్ టిడిపి కడప పార్లమెంట్ అధికార ప్రతినిధిగా ఉంటూ భారీ పోరాటాలు చేశారని తెలిపారు. ఆయన ఆహ్వానం మేరకు కడపకు విచ్చేశానని చెప్పారు. దూదేకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మన్నూరు అక్బర్ మాట్లాడుతూ దూదేకుల వారికి మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరికి సేవ చేయాలనే ఉద్దేశంతో రక్తదాన శిబిరాన్ని 14 సంవత్సరాల నుంచి నిర్విరామంగా ప్రతి ఏడాది చేస్తున్నామని పేర్కొన్నారు. కొత్తగా రక్తదాతలను సమాజానికి పరిచయం చేస్తున్నామని తెలిపారు. తల్లి గర్భం నుంచి వచ్చిన రక్తసంబంధం మరువలేనిదని చెప్పారు. కార్యక్రమంలో ప్రముఖులు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరి ప్రసాద్, డాక్టర్ అబిద్, ట్రాఫిక్ సిఐ జావీద్, టూ టౌన్ ఎస్ఐ సిద్దయ్య, దూదేకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఎం.బాష, కోశాధికారి ఆర్.హుస్సేన్, వర్కింగ్ సెక్రటరీ నజీర్, సలహాదారు బాబయ్య, జిల్లా అధ్యక్షులు పి.మహబూబ్ బాషా, నాయకులు చాగలమర్రి బ్రహ్మయ్య, ఓబులేసు, ప్రభుత్వ ఖాజీలు, నాయకులు డాక్టర్ నజీముద్దీన్, జిలాని బాష, ఫారూఖ్, గాజుల ఖాదర్ బాషా, దూదేకుల సోదరులు, శ్రేయోభిలాషులు, రక్త దాతలు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ముస్తాక్ అహ్మద్



మగ్గంను పరిశీలిస్తున్న చేనేత నాయకులు

చేనేతలకు పథకాలు అమలు చేయాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి నేతన్న నేస్తం వంటి పథకాలు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరణాల శివనారాయణ కోరారు. చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వేపరాలలో మగ్గాలను, నేతన్నలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శివనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నామన్నారు. చేసిన పనికి కూలి కూడా గిట్టుబాటు కాలేదన్నారు. జిఎస్‌టి ముడిసరుకులు పెరిగిన ధరలతో అల్లాడుతున్నారన్నారు. మరోవైపు ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంపు ప్రతిపాదనలు సైతం చేస్తోందన్నారు. గతంలో నేతన్న నేస్తం ద్వారా కాస్త ఊరటగా చేనేతలకు దక్కేదన్నారు. వర్షాలు పడుతున్న తరుణంలో మగ్గం గుంటలలోకి నీళ్లు చేరి నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు సంజీవ రాయుడు, పల్లా లక్ష్మి నారాయణ, ముని, కొండయ్య పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న డిఎస్‌పి భక్తవత్సలం

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక ముబారక్ షాది ఖానా వన్ టౌన్ ప్రాంత వాసులకు సద్భావన సేవా సంఘం, మన ప్రజా సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ముఖ్యఅతిథిగా డిఎస్‌పి భక్తవత్సలం మాట్లాడుతూ వైద్యుల సలహ మేరకు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్లు లోకేష్ కుమార్, శృతి, తోట శ్రీకాంత్, షమనాజ్, ల్యాబ్ టెక్నీషియన్ ఇబ్రహీం, ఖాసిం, సద్భావన ఫౌండర్ సుబహాన్, గౌరవ అధ్యక్షులు పుల్లారెడ్డి, అధ్యక్షులు అల్లా బకాష్, ఉపాధ్యక్షులు లక్ష్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఎంపీజే సలీం, జాయింట్ సెక్రెటరీ నారాయణ స్వామి, జీకే హుస్సేన్, షరీఫ్, మన ప్రజా సేవా సమితి అధ్యక్షులు అయూబ్ ఖాన్, ఉపాధ్యక్షులు కింగ్ బాషా, నరసింహా, ట్రెజరర్ మెహమూద్, మార్కెట్ ఖాదర్ వలీ, యూసుఫ్, ఫరన్ పాల్గొన్నారు.

వేంపల్లెలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు

ప్రజాశక్తి - వేంపల్లె

విద్యుత్ స్మార్ట్ మీటర్లు అందుబాటులోకి వచ్చేశాయి. వేంపల్లెలోని తొలివిడతగా ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సంస్థలకు ప్రస్తుతం ఉన్న విద్యుత్ మీటర్లు తొలగించి, వాటి స్థానంలో కొత్తగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటి వరకు విద్యుత్ బిల్లుల రీడింగ్ తీసుకోవడానికి ఏజెన్సీ సిబ్బంది ఇంటికి వచ్చి ఐఆర్ మీటర్ల వద్ద తమ సెల్‌ఫోన్ పెట్టగానే రీడింగ్ నమోదై ప్రింటెడ్ బిల్లు వచ్చేది. ఆ సమయంలో ఇంటి వద్ద ఎవరూ లేకపోతే బిల్లు తీసుకోవడం కష్టంగా ఉండేది. తద్వారా విద్యుత్ బిల్లుల బకాయిలు పెరిగిపోతున్నాయి. విద్యుత్ శాఖపై అప్పుల భారం పెరిగిపోతోంది. ఈ సమస్యల పరిష్కారానికి స్మార్ట్ మీటర్ ఎంతో ఉపయోగపడనుంది. ఇప్పటికే జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేసినట్లు విద్యుత్ సిబ్బంది తెలిపారు. స్మార్ట్ మీటర్లతో విద్యుత్ చౌర్యానికి పూర్తిగా చెక్ పెట్టవచ్చని ఆ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. సిబ్బంది ప్రతి నెలా వచ్చి రీడింగ్ తీయాల్సిన అవసరం ఉండదు. ఆన్‌లైన్ ద్వారా మానిటరింగ్ కేంద్రానికి మీటర్ రీడింగ్ చేరుతుంది. ఎన్ని యూనిట్లు వాడారు. ఎంత బిల్లు చెల్లించాలనే వివరాలు వినియోగదారుల మొబైల్ ఫోన్‌కు మెసెజ్ ద్వారా వస్తుంది. గడువులోగా బిల్లు చెల్లించకపోతే మానిటరింగ్ కేంద్రం నుంచే స్మార్ట్ మీటర్ ద్వారా విద్యుత్ సరఫరాను నిలిపేస్తారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడితే స్మార్ట్ మీటర్ వెంటనే మానిటరింగ్ కేంద్రానికి సమాచారం పంపుతుంది. విద్యుత్ సరఫరా నిచిలిపోతే ఎక్కడ, ఎందుకు సరఫరా నిలిచిపోయిందో స్మార్ట్‌మీటర్ ద్వారా వెంటనే మానిటరింగ్ కేంద్రానికి సంకేతాలు వస్తాయి. సిబ్బంది నేరుగా అక్కడకు వెళ్లి సమస్యను పరిష్కరిస్తారు. విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు ఉండవని అంటున్నారు. ఎప్పుడు కావాలంటే అప్పుడు బిల్లు ఎంత అయింది అనేది తెలుసుకోవచ్చు. భవిష్యత్తులో ఈ మీటర్లను ప్రీపెయిడ్‌గా ఉపయోగించే అవకాశాలు ఉన్నాయి. తద్వారా విద్యుత్ సరఫరా ఎంత కావాలో అంతవరకు మాత్రమే ముందుగా బిల్లు చెల్లించుకునే వెసులుబాటు వినియోగదారుడికి ఉంటుంది. విద్యుత్ వినియోగంపై స్వీయ నియంత్రణ చేసుకునే అవకాశం ఉంది. రానున్న రోజుల్లో ఇళ్ల సర్వీసులకు కూడా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసేందుకు ఆ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

తుపాన్‌తో వరి రైతుల పాట్లు

ప్రజాశక్తి - చాపాడు

మూడు రోజులపాటు తుఫాన్ ఉందని తెలియడంతో మండల పరిధిలోని వరి పంట సాగు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం వరి పంట నూర్పిడి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఆదివారం అక్కడక్కడ మండల పరిధిలో చిరుజల్లులు పడ్డాయి. వరికోత పనులు ప్రారంభించిన రైతులు పంటను కాపాడుకునేందుకు అవస్థలు పడ్డారు. వరికోత మిషన్ల ద్వారా నూర్పిడి చేసిన రైతులు ధాన్యాన్ని ప్లాస్టిక్ పట్టలను కప్పి ఉంచి రక్షించుకుంటున్నారు. నాలుగు రోజులపాటు తుఫాను ఉందని చెప్పడంతో ధాన్యం దెబ్బతింటుందని రైతులు దిగాలు చెందుతున్నారు. గత వారంలో కురిసిన వర్షానికి వరి పంట చాలా వరకు నేలకొరిగి దెబ్బతింది. మళ్లీ తుఫాన్ వస్తుండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.



నూర్పిడి చేసిన ధాన్యాన్ని ప్లాస్టిక్ పట్టలతో కప్పిన రైతులు

క్రైం కార్నర్

మిద్దెపై నుంచి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కొండాపురం

కొండాపురం న్యూ రామచంద్ర నగర్ కాలనీలో నివసిస్తున్న టిడిపి కార్యకర్త కుడుముల నాగేశం(59) మిద్దెపై నుంచి పడి మృతి చెందాడు. మిద్దెపై పడుకుని బాత్రూంకు కిందికి వస్తుండగా నిద్రమత్తులో నాగేశం ప్రమాదవశాత్తూ కిందపడి అక్కడికక్కడే మరణించాడు. పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్ఐ విద్యాసాగర్ తెలిపారు. మృతుడు గాలి మిషన్ పెట్టుకొని జీవనం సాగిస్తూ ఉండేవాడు.



నాగేశం(ఫైల్‌ఫొటో)

మినుము, శనగకు తెగుళ్లు.. ఆందోళనలో రైతులు



అయ్యవారిపల్లిలో ఎండుతున్న మినుము పంట

ప్రజాశక్తి - వేంపల్లె

రబీలో సాగు చేసిన మినుము పంటకు తెగుళ్లు సోకుతున్నాయి. తెగులు సోకిన పంటను కాపాడుకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. పంట సాగు చేసిన రైతులకు ఏదో ఒక విధంగా నష్టం జరుగుతునే ఉంది. పంట సాగు చేసేందుకు కష్టపడి.. ఎన్నో వ్యయప్రయాసాల కోర్చినప్పటికీ దిగుబడి చేతికి వస్తుందో లేదో తెలియడంలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. మండలంలో మినుము రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. పంటకు తెగుళ్లు సోకడంతో ఆకు పచ్చగా పండు బారాయి. మండలంలోని పాములూరు, అమ్మగారిపల్లె, ముత్తుకూరు, అలవలపాడు, రామిరెడ్డిపల్లి, నాగూరు, నందిపల్లి, కత్తులూరు, తాళ్ళపల్లె, అమ్మగారిపల్లె వ్యాప్తంగా దాదాపు 2వేల ఎకరాల్లో మినుము పంటను రైతులు సాగు చేశారు. రెండున్నర నెల కిందట మినుము పంటను సాగు చేశారు. కొద్ది రోజులుగా పంట ఉన్నట్లుండి ఆకు పండు బారింది. మినుము పంట సాగు చేసేందుకు ఎకరాకు రూ.25 వేలు ఖర్చు చేశారు. పంటను కాపాడుకొనేందుకు మందులను పిచికారి చేస్తున్నప్పటికీ ఆకు పండు బారుతూనే ఉందని రైతులు దిక్కుతోచనిస్థితిలో ఉన్నారు. పంట సాగు చేసినప్పుడల్లా ఏదో ఒక విపత్తు వచ్చి నష్టం జరుగుతోందని అల్లాడిపోతున్నారు. మినుము దిగుబడి రెండు క్వింటాళ్ల అయిన వస్తుందో లేదోనని రైతులు దిగులు చెందుతున్నారు. రెండేళ్లుగా రైతులు పంటలతో నష్టపోతున్నారు. పైరు మొలక వచ్చినప్పటి నుంచి తెగుళ్లు సోకుతుండడంతో పురుగు మందులకే డబ్బు ఎక్కువగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి. ఈ ఏడాది కూడా సాగు చేసిన పంటలు దిగుబడి రాక పోవడంతోపాటు చేతికి వచ్చే పరిస్థితి లేదని రైతులు తల్లడిల్లిపోతున్నారు.

తెగుళ్లతో మినుము పంటకు నష్టం



మినుము పంటకు తెగుళ్ల సోకడంతో నష్టం జరిగింది. అయ్యావారిపల్లి పొలంలో మినుమ పంటను 3 ఎకరాల్లో సాగు చేశాను. సాగు చేసిన కొద్ది రోజుల్లోనే ఆకుపచ్చ బారి ఎండి పోతొంది. ఎకరాకు రూ.25 వేలు ఖర్చు చేసినా ప్రయోజనం లేదు. పెట్టుబడి వస్తుందో లేదో తెలియని పరిస్థితి. తెగుళ్ల సోకడంతో పంటను చూస్తే కన్నీళ్లు వస్తున్నాయి. మినుము రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. **- ఉత్తమారెడ్డి, రైతు, అయ్యవారిపల్లె**

ప్రకృతి వైపరీత్యాలతో తెగుళ్లు..

ప్రకృతి వైపరీత్యాలతో పంటలకు తెగుళ్ల సోకుతున్నాయి. మందులను పిచికారి చేస్తే తెగుళ్ల బారిన పడకుండా ఉండేందుకు వీలు ఉంటుంది. మినుము రైతులు ఇ క్రాప్ తప్పక చేయించుకోవాలి. పంట నష్టంపై జిల్లా అధికారులకు నివేదికలు పంపుతాం. ఇ క్రాప్‌తో ప్రభుత్వం అందించే నష్టపరిహారం మంజూరవుతుంది. **- రాజేంద్రప్రసాద్, మండల వ్యవసాయ అధికారి**

మేఘావృతంతో శనగకు పురుగు బెడద

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

శనగ రైతుకు ఈ ఏడాది కూడా కష్టకాలమే అని చెప్పవచ్చు. మేఘాలు కమ్ముకుండడం, చిరు జల్లులు పడుతుండడంతో శనగ పంటకు తెగులు సోకే అవకాశం ఉందని రైతులు దిగులుపడుతున్నారు. పది రోజుల క్రితం కొద్దిపాటి వర్షం పడడంతో పప్పు శనగ పైరును తెగుళ్లు అధికంగా ఆశించాయి. నివారణకు పలు రకాల మందులు పిచికారి చేస్తున్నా అదుపు కావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎక్కువ వర్షం పడితే పొలాల్లో నీరు ఎక్కువై పైరు కూలి పోయే ప్రమాదం ఉందని తల్లడిల్లుతున్నారు. రెండేళ్లుగా శనగ రైతులకు ఆశించిన విధంగా దిగుబడి రాలేదు. ఈసారైనా పంట బాగా వస్తుందన్న తరుణంలో వర్షాలతో పంట చేతికి వస్తుందా రాదా అనే అపనమ్మకం రైతుల్లో నెలకొంది. వాతావరణం ఇలాగే ఉంటే పురుగు తాకిడిని నివారించలేమని రైతులు ఆందోలన చెందుతున్నారు.



సాగులో ఉన్న శనగ పంట

ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న డాక్టర్ రఫిక్ పాషా

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఫిక్ పాషా తెలిపారు. ఐసిటిసి ఏరియా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఎయిడ్స్‌పై వైద్య సిబ్బంది, ప్రజలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సుజాత, ఐసిటిసి కౌన్సిలర్ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ అవగాహన కల్పించారు. ల్యాబ్ టెక్నీషియన్ రామచంద్ర, టిబి సూపర్వైజర్ మునిస్వామి, రవిశంకర్, ఆర్గనైజర్స్ బాలు, భారతి, శోభ, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందుల టౌన్ : ఎయిడ్స్‌కి మందు లేదని, నివారణే మార్గమని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విష్ణుష్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఎయిడ్స్ నియంత్రణ విభాగం, స్నేహిత అమృత హస్తం సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో ప్రాంతీయ ఆసుపత్రి నుంచి ర్యాలీ నిర్వహించారు. నల్లపురెడ్డిపల్లి ప్రాథమిక వైద్యాశాల ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, లయోలా ఎన్‌సిసి విద్యార్థులు, బిసి వసతి గృహ విద్యార్థులచే నిర్వహించిన ర్యాలీలో నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీడీఎస్ డైరెక్టర్ ఏసురత్నం, ఐసీటీసీ, ఎస్‌టీఐ కౌన్సిలర్లు వెంకటసుబ్బయ్య, ఖాదర్‌వలి, సబ్ యూనిట్ అధికారులు సిద్దయ్య, సతీష్‌కుమార్, టీబీ సిబ్బంది భాగ్యలక్ష్మి, నాయక్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ పాల్గొన్నారు.



పులివెందులలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఎయిడ్స్ డేసం దర్భంగా ర్యాలీ నిర్వహించి కర పత్రాలు ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అర్కాటవేముల హరినారాయణ, ఎన్‌సిసి ఇన్‌స్ట్రక్టర్ దావీద్, సలీం పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్‌విడిసి విద్యార్థులు

కడప అర్బన్ : యోగి వేమన విశ్వ విద్యాలయం జాతీయ సేవ పథకం యూనిట్-9 ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ ఎయిడ్స్ రోజు సందర్భంగా దత్తత గ్రామం శివాజీ నగర్‌లో ప్రతిజ్ఞ, మానవహారం చేశారు. వీధిలో ఫ్లకార్డు లతో అవగాహనా ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలను చైతన్య పరిచి, అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు చేయి చేయి కలుపుదాం, ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం, వ్యాధిని ద్వేషించండి- వ్యాధి వచ్చిన వారిని కాదు, ఇతర వ్యాధులు లాగా ఎయిడ్స్ కూడా ఒక వ్యాధి మాత్రమేనని నినాదాలు చేశారు. ఫ్లకార్డు లతో స్లోగన్ చేసుకుంటూ గ్రామ ప్రజలను చైతన్య పరిచారు. కార్యక్రమంలో శివాజీ నగర్ గ్రామ ప్రజలు, యూనిట్-9 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ క్రిష్ణయ్య, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

గోపవరం : బద్వేల్ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఆదివారం ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండడమే సరైన నివారణ అని వారు అన్నారు. అనంతరం డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ మహేశ్వరరెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడారు. కార్యక్రమంలో తొట్టిగారిపల్లె, గోపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలైన సురేంద్ర నగర్, గాంధీనగర్, కోటవీధి, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మురళీకృష్ణ, పోరుమామిళ్ల సబ్ యూనిట్ ఆఫీసర్ నరసింహారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ బి. వెంగయ్య, హెల్త్ సూపర్‌వైజర్ వి. శివరాంరెడ్డి, కె. వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్ వి జనార్ధన్ రావు, ఏ.ఎన్. ఎంస్, జి నాగలక్ష్మి ,ఆర్ లక్ష్మీదేవి జి గురమ్మ ,జెల్నా,రాయణమ్మ ,సి.హెచ్. ఓ రాధ, బి శ్రీనివాసులు, ఐసిటిఎస్ కౌన్సిలర్, అడులోసెంట్ హెల్త్ కౌన్సిలర్ బి.భారతి, లక్ష్మి, సిబి కవిత, ఒఆర్‌డబ్ల్యు ఒల్లూరుమ్మ, గోప వరం,తొట్టిగారిపల్లి, సురేంద్ర నగర్, గాంధీనగర్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంపల్లె : ఎయిడ్స్ రహిత సమాజం కోసం అందరూ పని చేయాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శేఖర్ పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ఎయిడ్స్ వ్యాధిపై వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తాళ్లపల్లె పిహెచ్‌సి వైద్యులు స్వాతిసాయి, డాక్టర్ రామ్మోహన్ రావు, సుబ్బయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ షఫిఉన్నిషా, ఫకృద్దీన్, ఆంజనేయులు, వెంకటలక్షుమ్మ, ఎఎన్ఎం, ఆశాలు, శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



వేంపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

చాపాడు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఆది ఃవారం ర్యాలీ, అవ గాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్‌కుమార్, డాక్టర్ శ్రీవాణి మాట్లా డారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ మహాదేవ్ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి ఎం. రాఘవయ్య, ఆశా నోడల్ పర్సన్ సుకన్య, సూపర్‌వైజర్స్ సరస్వతి, టి.ప్రసాద్, ఫార్మసీ అధికారి సుభాషిణి, ల్యాబ్ టెక్నీషియన్ పద్మావతి, స్టాఫ్‌నర్స్ సునీత, వైద్య సిబ్బంది మేరీ, స్రవంతి, నరేష్, ఆశారాణి, ప్రజలు పాల్గొన్నారు.



చాపాడు : ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నూతన సంవత్సర కానుక విద్యుత్ ఛార్జీలు పెంచడం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

కూటమి ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా విద్యుత్ ఛార్జీలను పెంచుతోందని వైసిపి ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వ నాయకులు కరెంటు ఛార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఆ హామీని తుంగలో తొక్కి, నేటి నుంచి 2026 నవంబర్ వరకు ప్రతి కుటుంబానికి ఒక యూనిట్‌పై 0.92 పైసలు పెంచనున్నట్లు తెలిపారు. దీంతో రూ.9000 కోట్లు ప్రజలపై కూటమి ప్రభుత్వం భారం మోపుతోందన్నారు. ప్రజలను మోసం చేసేందుకు హామీలు ఇచ్చారన్నారు. కొత్త సంవత్సరంలో జనవరిలో పెరిగిన విద్యుత్ బిల్లులు రానున్నాయని తెలిపారు. జగన్ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సెకితో ఒప్పందం ప్రజలకు, రాష్ట్రానికి మేలు జరిగేలా జగన్ చేసుకున్నారని, దాన్ని కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. జగన్‌ను అరెస్ట్ చేస్తారనే ప్రచారంలో వాస్తవం లేదన్నారు. దీన్ని ఖండిస్తున్నామన్నారు. అనుభవం గల నేత చంద్రబాబు కూడా తప్పుడు ప్రచారం చేయడం సరి కాదన్నారు. చేనేతలకు ఉచిత విద్యుత్ హామీ నెరవేరలేదన్నారు. పత్రికలు, మీడియా తప్పుడు ప్రచారం చేయవద్దన్నారు. ప్రజల విశ్వాసం మీడియా కోల్పోవద్దని పిఆర్ సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయ లేక వారిని మభ్యపెట్టేలా ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో పొన్నపురెడ్డి గిరిధర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పోచిరెడ్డి వెంకటరమణారెడ్డి, వెంకటేశు, సుధీర్‌రెడ్డి, ఉప్పలపాటి యోబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి

నాడు విద్యార్థులతో కళకళ.. నేడు విచ్ఛిన్న దశలో వెలవెల

ప్రజాశక్తి - పెద్దముడియం

90వ దశకంలో పెద్దపసుపులలో ప్రారంభించిన సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం వందలాది విద్యార్థులతో నాడు కళకళలాడేది. కాలక్రమేణా దశాబ్దకాలంగా విద్యార్థులు లేకపోవడంతో విశ్చిన్న దశకు చేరుకుని నేడు వెలవెలబోతోంది. సువిశాల మైదానం తో పచ్చని.. చక్కని పరిసరాలు ఉండడంతో పాటు హాస్టల్‌లో అన్ని సౌకర్యాలున్నాయి. అప్పటి ప్రభుత్వం విద్యార్థులకు మంచి వసతులను కల్పించడంతో జమ్మలమడుగు తాలూకాలోని అన్ని మండలాల్లోని గ్రామాల నుండి విద్యార్థులు ఉత్సాహంగా వచ్చి ఇక్కడ చేరేవారు. వసతిగృహం పక్కనే పాఠశాల ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు దూరప్రాంతాల నుండి కూడా విద్యార్థులను చేర్చేందుకు ఇష్టపడేవారు. రానురానూ విద్యార్థుల సంఖ్య తగ్గింది. ఈ నేపథ్యంలో పద తరగతి వరకు ఉన్న తరగతులను ఎనిమిది వరకే కుదించారు. విద్యార్థులు ఇంకా తగ్గిపోవడంతో నిర్వహణ భారం పెరిగి, దశాబ్దకాలం నుండి ప్రభుత్వం బాలుర వసతి గృహాన్ని పూర్తిగా మూసేశారు. అనంతరం శిథిలావస్థకు చేరుకుంది. అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిపోయింది. రూ.లక్షలు వెచ్చించి కొత్త వాటిని నిర్మించకుండా ఉన్న వసతి భవనాన్ని వదిలేయకుండా మరమ్మతులు చేసి సచివాలయాలకో, మరే ఇతర ప్రభుత్వ కార్యాలయాలకో వినియోగించి ఉంటే బాగుండేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. శిథిలావస్థకు చేరుకున్న వసతి భవనాన్ని అధికారులు గుర్తించి వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



శిథిలావస్థకు చేరుకున్న పెద్ద పసుపుల బాలుర వసతిగృహం

పేదలకు వరం సిఎం సహాయనిధి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పేదలకు వరం సిఎం సహాయనిధి అని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాం గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సింహాద్రిపురం మండలం పైడిపాలెం గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీ కుమారుడు బాబా రియాజ్ కాలేయ వ్యాధితో బాధపడుతున్నందున వైద్య ఖర్చులకు ఆదివారం రూ.10లక్షలు సిఎం నిధి నుంచి మంజూరైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల పట్ల చాలా మానవతా దృక్ఫ థంలో వ్యవహరిస్తోందన్నారు. పేదలు వైద్యం పొందడానికి అవసరమయ్యే ఆర్థిక సాయం అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. అడిగిన వెంటనే చిన్నారినికి సాయం అందించిన సిఎం చంద్రబాబుకు, ఎమ్మెల్సీ రాం గోపాల్‌రెడ్డికి తమ కుటుంబం రుణపడి ఉంటుందని లబ్ధిదారులు పేర్కొన్నారు.



మంజూరు పత్రాన్ని అందిస్తున్న రాంగోపాల్ రెడ్డి



భక్తి గీతా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

సాయిసేవక ప్రత్యేక భక్తి కార్యక్రమం

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక శ్రీచైతన్య పాఠశాల ఆవరణలో ఆదివారం సాయి సేవక ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసంలో భాగంగా సాయి సేవక శివపార్వతి భక్తిగీత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పల్లకీ సేవ, సాయి సచ్చరిత్ర పారాయణం, సాయి భజన, దీపారాధన వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టారు. శివపార్వతి భక్తులందరికీ ఆధ్యాత్మికతను, సాయి బాబా బోధనలను గుర్తు చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి, కుటుంబ సభ్యులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు పెంచడం విజనరీనా..?

- పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రతిసారి ముఖ్యమంత్రి చంద్రబాబు తన లక్ష్యం విజనరీ అని చెబుతుంటారని.. అంటే విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం వేయడమా అని పిసిసి అధికార ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి ప్రశ్నించారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల విషయంలో సిఎం చంద్రబాబు ప్రభుత్వం మాట తప్పారన్నారు. ఎన్నికల ముందు తాము అధికారంలోకి వ స్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని వాగ్దానం చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం కూడా దంచుడే దంచుడు.. పెంచుడే పెంచుడు..బాదుడే బాదుడు అన్నట్లు తయారైందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి సర్దుబాటు ఛార్జీలను ఉపసంహరించాలని తులసిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

రైతులు అధికారుల సూచనలు పాటించాలి

- మండల వ్యవసాయాధికారి నవంత్‌బాబు

ప్రజాశక్తి - చక్రాయపేట

ఫెంగల్ తుఫాను వల్ల కంది, మినుము, పెసర పంటలు దెబ్బ తినకుండా రైతులు పలు సూచనలు పాటించాలని ఆదివారం వ్యవసాయ అధికారి నవంత్‌బాబు అవగాహన కల్పించారు. మండలంలో ఎర్రగుడి, కల్లూరుపల్లి గ్రామాల్లో కంది సాగు చేస్తున్న రైతులు పొలంలో మురుగునీటిని వీలైనంత త్వరగా బయటికి పంపాలన్నారు. పైరు కోలుకోవడానికి లీటరు నీటికి 10 గ్రాములు 191919 లేదా పొటాషియం నైట్రేట్ పిచికారి చేయాలన్నారు. వర్షాలు తగ్గిన వారం తర్వాత మారుకామచ్చల పురుగును నివారించడానికి క్లోరోపైరీఫాస్ 2.5 శాతం, లేదా నోవాల్యూరాన్ 1 శాతం లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. మినుము, పెసర పంటలో మురుగు కాల్వల ద్వారా పొలంలో నిలిచి ఉన్న నీటిని బయటికి తీసివేయాలి. ఇనుపధాతు లోపం గుర్తించినప్పుడు లీటర్ నీటికి ఐదు గ్రాములు అన్నభేది, 0.5 గ్రామ్ నిమ్మ ఉప్పు కలిపి పిచికారి చేయాలి. పైరు త్వరగా కోలుకోవడానికి లీటర్ నీటికి 20 గ్రాముల యూరియా ద్రావణాన్ని పిచికారి చేయాలి. లీటర్ నీటికి 10 గ్రాముల 191919 లేదా పొటాషియం నైట్రేట్ పిచికారి చేయాలి. అధిక తేమ వల్ల వేరుకుళ్ళ తెగులు ఆశించే అవకాశం ఉన్నందున కాపరాక్సి క్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. బూడిద తెగులు, ఆకుమచ్చ తెగులు నివారణను హెక్సా కొనజోల్ 2 శాతం వారం రోజుల తర్వాత లీటర్ నీటికి పిచికారి చేసుకోవాలి. వరి కోతలు ప్రస్తుతానికి వాయిదా వేయాలని ఎఒ రైతులకు సూచించారు.

వరి కోతలు వాయిదా వేసుకోవాలి

ప్రజాశక్తి - లింగాల

ఫెంగల్ తుఫాను దృష్ట్యా రైతులందరూ జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు అప్రమత్తంగా ఉంటూ పంటలను కాపాడుకోవాలని సూచించారు. పొలాల్లో నీరు నిలవకుండా కాలువలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రధానంగా పార్లపల్లె గ్రామ వరి రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పంటలను కోయడం లేదా భద్రపరచుకోవడం గురించి ముందస్తు నిర్ణయం తీసుకోవాలన్నారు. వరి పంట కోయడాన్ని (నూర్పిడి) వాయిదా వేసుకోవాలన్నారు. నూర్పిడి చేసి ఉంటే ఆ ధాన్యం తడవకుండా చూసుకోవాలన్నారు. తడిస్తే మొలకలు వస్తాయన్నారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలన్నారు.